# కర్నూలు | నంద్యాల

# వార్త

23 జూన్ 2025 సోమవారం పేజీలు 4


## భక్తుల సందడితో కిక్కిరిసిన శ్రీశైలక్షేత్రం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్22, ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది .క్యూలైన్లన్ని సందండితో రద్దిని తలపించాయి. భక్తులతో శ్రీగిరిక్షేత్ర మంత జనసం దోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు భక్తులు బారుతు తీరారు. ఈక్రమంలోనే దర్శనం కోరకు గంటల తరబడి సమయం చోటు చేసుకుంది. ఈ నేపథ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం భక్తులకు అలస్యంగా సాగుతుంది. ఎక్కడ చూసిన భకు ్తలు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శన బాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం. శ్రీనివా సరావు ఏర్పాట ్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు.

## శ్రీశైలం ఇద్దరు శాశ్వత.. ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్22, ప్రభాతవార్త :**





శ్రీశైలదేవస్థానంలో గత నెల 27వ తేదిన చంద్రవతి కలా ్యణ మండపంలో హుండీల లెక్కి ంపు చేయడం జరిగింది. ఈక్రమంలోనే నగదు రెండు సంచుల మొత్తం బ్యాంకు నందు జమ చేయాల్సి ఉండగా దేవస్థానం క్యాషియర్ వద్ద భద్రపర చడంపై పలు అనుమానాలు కలిగి పిర్యాదులు అందడంతో విచారణ అనంతరం దేవస్థానం శాశ్వత ఉద్యో గులైన క్యాషియర్ బి. శ్రీనివా సులును, జూనియర్ అసిస్టేంట్ హెచ్. మంజునాథ్ ఇరువురు జూనియర్ అసిస్టేంట్లు నిర ్లక్ష్యంగా వ్యవహరించడంతో తాత్కాలి కంగా విధుల నుండి తొలగింపు చేయడం జరిగిందని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావు వారిని సస్పెండు చేయడం జరిగిందని తెలిపారు. దేవదాయ ధర్మదాయ చట్టంను అనుసరించి వారిని విధుల నుండి తప్పించడం జరిగిందని వివరించారు. ఇటివలీ కాలంలో జరిగిన బదీలీల్లో జూనియర్ అసిస్టేంట్ మంజునాథ్ బదిలి కావడంతో ఈ సస్పేన్సన్ ఉత్తర్వులను కాణిపాకం దేవస్థానంకు అక్కడి ఈఓకు ఉత్తర్వులను పంపడం జరిగిందని చెప్పారు. సదరు ఉత్తర్వులను తక్షణమే అమలు జరపవలసిందిగా కోరడం జరిగిందని అన్నారు. ఈ హుండిల లెక్కింపుల్లో దేవస్థానం పలు విభాగాల యూనిట్ అధికారులకు, పర్యవేక్షకులకు ప్రత్యేక విధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా నంద్యాల జిల్లా అసిస్టేంట్ కమీషనర్ వారి తరుపున దేవదాయశాఖ ఇన్స్ పేక్టర్ కూడా హుండీల లెకి ్కంపుకు హాజరువుతారని వ్యాక్య నించారు. హుండిల లెకి ్కంపు జవాబుదారితనంతోను మరియు పూర్తి పారధర్శకంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ లెకి ్కంపు పకడ్బందిగా, సిసి కేమేరాల పరిశీలనలో జరుగుతుందని

## ఆపరేషన్ కగార్‌తో.. కంగారు..!

- నేలరాలుతున్న అగ్రనేతలు
- చర్చల ప్రతిపాదనకు కేంద్రం నో రెస్పాన్స్
- నక్సలిజం అంతానికి టార్గెట్‌తో ముందుకు
- నల్లమల క్యారిడార్‌ల కానరాని నక్సల్ జాడలు





**ఆపరేషన్ కగార్‌తో అడవి అన్నలు హడలెత్తిపోతున్నారు.ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవరి మరణవార్త వినాల్సి వస్తోందో, నక్సలిజం పోరాటపటిమతోనే నక్సలైట్లు సతమతమవుతున్నారు. ఆపరేషన్ కగార్‌లో భాగంగా కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోంది. చత్తీష్‌గడ్ దంతెవాడ అడవుల్లో 5వేల పైచిలుకు మిలటరీదళాలు, స్థానిక పోలీసులు మూకుమ్మడిగా అడవిని జల్లెడపడుతున్నాయి. దొరికిన వారిని దొరికినట్లు కాల్చివేస్తున్నాయి. ఎన్‌కౌంటర్ పేరిట మారణహోమంలో శవాలసాక్షిగా సంబరాలు చేసుకుంటున్నాయి. నిర్బంధ నిర్ణయంగా వ్యవహరిస్తున్న కేంద్రప్రభుత్వంతో చర్చలకు సిద్ధమని నక్సల్స్ ప్రతిపాదిస్తున్నప్పటికీ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, పౌరహక్కుసంఘాలు, వామపక్షకమ్యూనిస్టుపార్టీలు చర్చలు జరపాలనే విజ్ఞప్తులు ఆరణ్యరోధనలవుతున్నాయి. అయితే**

**కర్నూలు, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రం మాత్రం ఆపరేషన కగార్‌లో భాగంగా 2026 మార్చ్ నాటికి నక్సలిజాన్ని దేశంలో ఎక్కడ లేకుండ అంతం చేస్తామని శపథం చేస్తోంది. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా ప్రకటిస్తున్నారు. తెలంగాణకు చెందిన మరో కేంద్రమంత్రి బండిసంజయ్ నక్సలైట్లతో చర్చల ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నక్సల్స్ మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. ఒకరి వెనుక మరొకరు కేంద్రకమిటీ సభ్యులు, అగ్రనేతలు ఎన్‌కౌంటర్లలో నేలకొరుగుతున్నారు. కేంద్రం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా అనేక ఆందోళనలు జరుగుతున్నప్పటికీ లెక ్క పెట్టడం లేదు. ఆధునిక సాంకేతికతను వినియోగించి నక ్సల్స్ కదలికలను పసిగట్టి మరీ ఎన్‌కౌంటర్ చేస్తున్నారు. ఇటీవల జరిగిన రవి, అరుణ ఎన్‌కౌంటర్‌తో పరిస్థితులు తీవ్రరూపం దాల్చాయి. అంతకు మునుపు నక ్సల్స్ దళపతి సంబాలకేశవరావు, ఇతర సీనియర్లను ఎన్‌కౌంటర్లో కోల్పోవడంతో ఆపార్టీ కుదేలయింది. కేంద్రకమిటీ సభ్యులు ఎఓబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ ఉదయ్ అల్లూరిజిల్లా మారేడుపల్లిపోలీస్‌స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీప్రాంతంలో ఎన్‌కౌంటర్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్లమండలం వెలిశాల గ్రామానికి చెందిన రవి కుటుంబం యావత్తు ఉద్యమ కెరటమే. వారి తల్లిదండ్రులకు ఐదుగురు సంతానం అయితే గాజర్లరామయ్య, గాజర్లసమ్మయ్య, గాజర్ల సారయ్య, గాజర్లఅశోక్(రవి) ఉద్యమాల్లో పనిచేశారు.

• వివరాలు 2లో

## సంగమేశ్వరం శిఖరాగ్రానికి.. ప్రత్యేక పూజలు

**కొత్తపల్లె, జూన్ 22, ప్రభాతవార్తః** సంగమేశ్వరం గర్భాలయ శిఖరాగ్రానికి ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల వరద పోటెత్తడంతో సంగమేశ్వర గర్భాలయం శిఖరాగ్రానికి కృష్ణమ్మ తాకింది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నీటిమట్టం 855.20 అడుగులకు చేరింది. మరో ఐదు అడుగుల మేర నీరు పెరిగితే పూర్తిగా గర్భాలయం నీట మునుగుతుంది



## కార్యకర్తలకు.. న్యాయం జరిగేనా..!?

- టిడిపిని వీడుతున్న ముఖ్యనేతలు
- నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు
- పార్టీకి పనిచేసిన వారికి మొండిచేయి
- జెండా పట్టిన వారికే పదవులు
- ఇప్పటికే పార్టీ మారే యోచనలో మరి కొంతమంది సీనియర్ నాయకులు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



**ఎమ్మిగనూరు , జూన్ 22 ప్రభాతవార్త:** వైసిపి ఐదేళ్ల పాలనలో టిడిపిని దెబ్బ కొట్టడానికి జగన్ విశ్వప్రయత్నాలు చేసినా పార్టీని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు బతికించుకుంటూ వచ్చారు. జగన్ అరాచక పాలనతోనే నేతలే భయపడి దాక్కునే పరిస్థితి వచ్చింది. కొందరు కార్యకర్తలు మాత్రం భయపడకుండా పార్టీని అధికారంలోకి తెచ్చుకునే వరకు జెండాను దించకుండా పని చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయింది. కానీ నియోజక వర్గంలో పార్టీ కార్యకర్తలను పట్టించుకునే వారు కరువయ్యారని అసమ్మతి స్వరాలు వినిపిస్తు న్నాయి. ఒక పక్క టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమిలోని తెలుగుదేశం పార్టీ రాజకీయ పంథాను సరికొత్తగా తీర్చిదిద్దుకుంటోంది. పార్టీకి వెన్నుముక అయిన కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం కోసం కృషి చేస్తోంది. ఇందుకు పార్టీలోని నాయకులు అందరూ కూడా ఆయా నియోజకవర్గాల పరిధిలో కార్యకర్తకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా ఆదేశాలు ఇచ్చింది. అలా ఉండని వారికి రాష్ట్ర వ్యాప్తంగా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, తర్ఫీదు సైత ం ఇచ్చేందుకు ఇటీవల జరిగిన కార్యకర్తల సమావేశంలో వెల్లడించిన విషయం తెలిసిందే. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో నువ్వా..నేనా అన్నట్టుగా ఉత్కంఠగా సాగింది. కూటమి అభ్యర్థిగా బివి. జయనాగేశ్వర రెడ్డి పోటీ చేయగా..వైసిపి అభ్యర్థిగా బుట్టా రేణుక పోటీ చేశారు. గతంలో ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపికే అనుకూల ఫలితాలు వచ్చాయి. అయితే వేర్వేరు కారణాల వల్ల వైసిపి ఈ ఎన్నికల్లో బుట్టా రేణుకకు టికెట్ ఇవ్వడం జరిగింది. బివి. జయనాగేశ్వర రెడ్డి నన్ను గెలిపిస్తే కూటమి ఇచ్చిన హామీలతో పాటు మరికొన్ని హామీలను అమలు చేస్తానని, ఎమ్మిగనూరు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వైసిపి సంక్షేమ పథకాలపై ఇక్కడి ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్ ఉండటం ఆయనకు కలిసి వచ్చిందని చెప్పవచ్చు. ఎమ్మిగనూరు నియోజవర్గంలోని సమస్యలపై ఆయనకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండటంతో ఎమ్మిగనూరును అభివృద్ధి చేసే సరైన నేత బివి. జయనాగేశ్వర రెడ్డి అని భావించి ప్రజలు ఆయనకే పట్టం కట్టారు. అయితే ఈ గెలుపు కోసం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కూడా కష్టపడటం జరిగింది. అయితే పార్టీలో సీనియర్ నేతలను కాదని అనుభవం లేని వ్యక్తికి బాధ్యతలు అప్పగించిన తీరు పై కొంతమంది సీనియర్ నేతలు ప్రతిపక్ష పార్టీల వైపు మొగ్గు చూపుతుంటే మరి కొందరు..

• వివరాలు 2లో

## టికేట్లు లేని దర్శనాల గుట్టు.. బట్టబయలు..!?

### నలుగురిపై విచారణకు రంగం సిద్ధం...?



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్22, ప్రబాతవార్త :** శ్రీశైలం మల్లన్న దర్శనానికి టికేట్లు లేకుండా ఆలయంలోకి తీసుకుపోయేందుకు ప్రయత్నించిన సిబ్బంది గుట్టు బట్టబయలు అయింది. ఈ విషయంపై శ్రీశైలం దేవస్థానం ఈఓకు క్యూలైన్ల పర్యవేక్షణ పర్యవేక్షకురాలు లేఖను సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. శనివారం నాడు ఉదయం సమయంలో కొందరు భక్తులను సుమారు 20 నుండి 30 మంది వరకు మల్లన్న దర్శనం చేయించేందుకు టికేట్లు లేకుండా మూడు వందల రూపాయల స్కానింగ్ కౌంటర్ వద్ద నుండి లోపలికి తీసుకేళ్లేందుకు ప్రయత్నించడంతో అక్కడ విషయంను గమనించిన భద్రత సిబ్బందిలో ఒకరు పర్యవేక్షకురాలికి సమాచారం ఇవ్వడంతో విషయం బయటికి పోకి ్కంది. ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఎస్‌కేడి గేటు వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది భక్తులను తిరిగి విరాళల కౌంటర్ వద్దకు అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారికి అప్పగించినట్లు తెలిసింది. భక్తుల వద్ద ఎటువంటి టికేట్లు లేని విషయంను అధికారులు గురి ్తంచారు. తదుపరి భక్తులకు టికేట్లను మరల ఇపి ్పంచి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనంకు పంపించడం జరిగింది. టికేట్లు లేకుండా, ఏ అధికారి అనుమతి లేకుండా యధావిదిగా దర్శనంకు తీసుకుపోయేం దుకు ప్రయత్నించిన వారిపై విచారణ పర్యవేక్షకురాలు చేప్పట్టగా మూడు వందల రూపాయల స్కానింగ్ కౌంటర్ మరియు నూటయాభై రూపాయల స్కానింగ్ కౌంటర్ వద్ద నుండి ఎస్‌కెడి గేటు వరకు పనిచేసే సిబ్బందిని విచారణ చేయగా ఒకరి మీద ఒకరు మాకు సంబంధం లేదు అన్నట్లుగా సమాదానం చెప్పడం పలు అనుమానాలకు దారితీసినట్లేంది. ఈ విషయంపై క్యూలైన్ గేటు వద్ద ఉండే సేక్యూర్యూటి నుండి మొదలుకోని నలుగురిపై విచారణ అనంతరం ఈఓ కు జరిగిన విషయంపై లేఖను రంగం సిద్ధం చేస్తునట్లు విశ్వసనీయ సమాచారం. భక్తులు టికేట్లు లేకుండా వారు ఆలయ ప్రవేశం చేయడంలో ఎవరి ప్రమేయం ఉన్నట్లు అన్నది వెలుగు చూడాల్సి ఉంది. ఇందుకు సూత్రదారు లేవరు..? పాత్రదారులేవరు..? అన్న విషయం క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. పూర్తి స్థాయి లోతైన విచారణ అధికారులు చేపడితే కాని విషయం బయటపడే అవకాశం లేకపోలేదు. ఈ విషయంపై పూర్తి విచారణ అనంతరం దేవస్థానం ఉన్నాతాధికారి ఎటువంటి చర ్యలకు ఉపక్రమిస్తారు అన్నది వెచి చూడాల్సి ఉంది.


**ఈఓ వివరణ:** టికేట్లు లేకుండా భక్తుల ఆలయ ప్రవేశం చేసేందుకు ప్రయత్నించిన ఘటనపై శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావును ప్రభాతవార్త చరవాణీ ద్వారా వివరణ కోరేందుకు ప్రయత్నించగా చరవాణి నుండి ఎటువంటి స్పందన రాలేదు.

## ఇందిరమ్మ ఇళ్లలో.. నరకలోకం..!

- ఇంద్రలోకమనే భ్రమ..
- కోట్ల ప్రజాధనం వృదా..
- అసంపూర్తిగా గృహాలు
- గబ్బిలాలకు నెలవు
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలు..?



**కర్నూలు జిల్లాలో నిర్మించిన గృహాలు నిరూపయోగంగా మారాయి. కోట్లాది రూపాయల ప్రజాధనం నిరూపయోగమైంది. దాదాపు 20ఏళ్ల క్రితం చేపట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణం ఇంకా పూర్తికాకపోవడం చిత్రాతివిచిత్రం. బహుళార్థక ప్రాజెక్టు సహితం నాలుగైదేళ్లలో పూర్తి చేస్తున్న ప్రభుత్వాలు పేదలకు నీడ కల్పించాలనే ఇళ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. రాజకీయ వైరుధ్యాలతో ప్రభుత్వాలు మారినప్పుడల్లా కక్షసాధింపు ధోరణిలో నిర్మాణాలను ప్రక్కన పెడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.**





**కర్నూలు, జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి** ఈ ఇరవై ఏళ్లలో కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2014వరకు అధికారంలో ఉండింది. ఆ తర్వాత విభజన ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు 2019 వరకు ఉన్నారు. బాబు అనంతరం వైకాపా అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. మరిప్పుడేమో 2024లో జరిగిన ఎన్నికలో కూటమి విజయం సాధించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు రెండో పర్యాయం ముఖ్యమంత్రిగా బాబు పగ్గాలు చేపట్టారు. కూటమి ప్రభుత్వంలో నైనా గృహాల నిర్మాణం పూర్తవుతాయా అని గంపెడాశతో పేదలు ఎదురుచూస్తున్నారు. 2006లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కర్నూలు జిల్లాలో ఇళ్లనిర్మాణం చేపట్టింది. కోట్లాదిరూపాయలు వెచ్చించింది. అయినా నిర్మాణాలు ఇప్పటికి పూర్తికాలేదు. ఒక కర్నూలు నగర పరిసరాల్లోనే వందల ఎకరాల్లో ఇళ్ల నిర్మాణాన్ని తలపెట్టింది. కర్నూలు సమీపంలోని జగన్నాథగట్టుపై ప్రభుత్వ భూమిలో సుమారు 6,740 గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మొదలెట్టారు. ఆరంభం అదిరిపోయింది. వేలాది కుటుంబాలు స్థిరనివాసానికి నోచుకుంటున్నామని ఆశపడ్డారు. మొదట్లో నిర్మాణపనులు వేగంగా జరిగినప్పటికి రానురాను నిర్లక్ష్యంతో ఇప్పటికి పూర్తి కాలేదు. అప్పటి జిల్లాలో ఏకైక మంత్రిగా ఉన్న మూలింటిమారెప్ప రెగ్యులర్‌గా గృహనిర్మాణ పనులను పర్యవేక్షించేవారు. అయినా ఫలితం లేకుండ పోయింది. తర్వాత వైఎస్. రాజశేఖరరెడ్డి అకాల మరణంతో గండిపడింది. ఆతర్వాత కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో అభివృద్ధి పనులపై దృష్టి సారించలేకపోయింది. ఆ తర్వాత ప్రభుత్వాలు అరకొర పనులతో సరిపుచ్చు తున్నాయి. దాదాపు 20ఏళ్ల కాలంలో కేవలం 176 గృహాలు పూర్తయ్యాయని గృహనిర్మాణశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. పూర్తయ్యాయని చెబుతున్న ఇళ్లలో కేవలం పదిమంది మాత్రమే కాపురం ఉంటున్నారు. అప్పట్లో ప్రభుత్వాలు ఇళ్లనిర్మాణాల కోసం రూ. 10కోట్లు వ్యయం చేసింది. రూ. 10కోట్లు ఖర్చుపెట్టింది పదిమంది నివాసం కోసమే కాబోలు. ఈ పదిమంది కుటుంబాలు కూడ అరకొరసౌకర్యాలతో అల్లాడిపోతున్నాయి. సరైన రహదారులు, రవాణాసౌకర్యం, మంచినీరు, వీధిలైట్లు, డ్రైనేజి లేక అసౌకర్యానికి గురవుతున్నారు. అసంపూర్తిగా ఉన్న గృహాలు గబ్బిలాలకు నెలవులవుతున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు ఆవాసం అవుతున్నాయి. వ్యభిచారానికి అడ్డాలు అవుతున్నాయి. తాగుబోతులకు మద్యపాన నిలయాలుగా తయారయ్యాయి. ఇదే పరిస్థితిలో ఆదోనిలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల సముదాయంలో నెలకొన్నాయి. ఇప్పటికైనా కూటమిప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేసి ప్రజాధనాన్ని, ప్రభుత్వ భూమిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు పేదల గృహాలను ఆనందనిలయాలుగా మార్చాలని లబ్దిదారులు కోరుతున్నారు.



## మైనర్ బాలికపై.. అత్యాచారం

### : కేసు నమోదు

- మైనర్ బాలికలపై పెరుగుతున్న దాడులు
- విచారణ చేపట్టిన డిఎస్పీ రామాంజినాయక్

**వెలుగోడు, జూన్ 22, ప్రభాతవార్తః** సమాజంలో రోజు రోజుకు మైనర్ బాలికలపై అత్యాచారాలు పెరుగుతున్నాయి. ఇలాంటి సంఘటన వెలుగోడు పట్టణంలో మైనర్ బాలికపై మైనర్ బాలుడు అత్యాచారం చేసిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఈవిషయంపై ఎస్ఐ ఇచ్చిన వివరాల మేరకు పట్టణంలోని కుమ్మరి పేటకు చెందిన అరెళ్ళ మైనర్ బాలికపై 15 సంవత ్సరాల మైనర్ బాలుడు అత్యాచారం చేసినట్లు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. శనివారం కుమ్మరిపేటలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడినప్పుడు కేకలు వేయడంతో తల్లిగమనించిన నిందితుడు మైనర్ బాలుడు పరార్ అయినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్, సిఐ సురేష్‌రెడ్డిలు దర్యాపు ్తచేస్తున్నట్లు తెలిసింది. అలాగే నిందితుడు మైనర్ బాలుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. బాధిత బాలికకు కడుపునొప్పి రావడంతో వైద్యపరీక్షలకు పంపినట్లు సమాచారం. వెలుగోడు మండలంలో 2022 నుండి నేటి వరకు ముగ్గురు మైనర్ బాలికలపై అత్యాచారాలు జరిగాయని ఇటీవలనే ఓ కేసులో నిందితుడికి 20 సంవత ్సరాల జైలుశిక్షతో పాటు జరిమాన విధిస్తు కఠినశిక్ష అమలు చేసినా ఇంకా అత్యాచారాలు జరగడం బాలికల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.

# ఆపరేషన్ కగార్‌తో.. కంగారు..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
గాజర్ల రవి 33 ఏళ్ల అజ్ఞాతం గడిపి నేలకొరిగారు. ఎఓబి సీనియర్ సభ్యురాలు రావివెంకటగిరి చైనత్య అలియాస్ అరుణ(54)స్వస్థలం విశాఖ జిల్లా పెందుర్తిమండలం కరికవాణిపాలెం. ఆమె కుటుంబం యావత్తూ నక్సలైట్లే. తండ్రి లక్ష్మణరావు, తల్లి లత, తమ్ముడు ఆజాద్, భర్త చలపతిలు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో అశువులు బాశారు. దాదాపు 58 ఏళ్ల నక్సల్స్ ఉద్యమంలో 25వేలమంది వరకు ఎన్‌కౌంటర్‌లో మరణించారని అంచనా. అలాగే నక్సలైట్లు జరిపిన కాల్పుల్లో మందుపాతర పేలుళ్లలోఇన్‌ఫార్మర్లు పంచాయతీల నెపంతో వేలకొలది మృతిచెందారు. కారల్‌మార్క్స్, ఎంగెల్స్ రగిలించిన కమ్యూనిజం సిద్ధాంతం విశ్వవ్యాపితమైంది. రష్యాలో 1917లో ఆచరణ సాధ్యమైంది. లెనిన్, స్టాలిన్, మావో, ఫెడరల్ కాస్ట్రో, చెగువేరాల నాయకత్వంలో ప్రపంచంలో అనేక దేశాల్లో కమ్యూనిజం ఆధీనంలోనికి వచ్చాయి. ఇదే స్ఫూర్తి ఇండియాలోను వచ్చి 1925లో సిపిఐ ఆవిర్భవించింది. తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటాన్ని నిర్వహించింది. తర్వాత సిపిఎం 1964లో సిపిఐతో విడిపోయి ఏర్పాటైంది. సిపిఐ, సిపిఎం, ఫ్వార్డ్‌బాల్లక్, తదితర వామపక్ష కూటమి ఆధ్వర్యంలో ఆయా రాష్ట్రాల్లో కమ్యూనిస్టులు అధికారంలోనికి వచ్చారు. ఈ పరంపరలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్ జిల్లాలోని నక్సల్బరీ గ్రామంలో భూస్వాములకు, శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతున్న నేపథ్యంలో కనుసన్యాల్, చారుమజుందాల నాయకత్వం వహించారు. 1967లో వీరి నాయకత్వంలో ఒక రాజకీయపార్టీ అవతరించింది. ఆపార్టీ పేరే సిపిఐ (మార్కిస్ట్, లైనినిస్టు)తుపాకి ద్వారానే రాజ్యాధికారం అనే సిద్ధాంతాన్ని సూత్రీకరించారు. అప్పటి నుంచి మితవాద అతివాద పార్టీలుగా క్యూనిస్టులుగా అనేకంగా విడిపోయారు. నక్సల్బరీ ఉద్యమం దేశంలో అనేక రాష్ట్రాల్లో విస్తరించింది. శ్రీకాకుళంల ోనక్సల్బరీ ఉద్యమం అప్పట్లో తీవ్రంగా ఉండేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా నక్సలైట్ల ఉద్యమం తీ ప్రస్థాయికి చేరింది. కిషన్‌షా, కొండపల్లిసీతారామయ్య, గంటిప్రస్తానం, పైలువాసుదేవరావు, మల్లోజుల వేణుగోపాల్, షేక్‌అబ్దుల్ అవూఫ్, షేక్‌మసూద్‌బాబు, తదితరుల నాయకత్వంలో దేశవ్యాప్తంగా నక్సల్ ఉద్యమం కొనసాగింది. కాలక్రమంలో సిపిఐ(ఎంఎల్)పీపుల్స్ వార్ రూపం మార్చుకుంది. ప్రజావ్యతిరేకుల పేరిట నక్సల్స్ భూస్వాములను, ప్రభుత్వ అధికారులను, ఎమ్మెలే ్యలు, మాజీ ఎమ్మెల్యేలను అనేకమందిని హతమార్చారు.

నక్సల్ అంటేనే గుండెల్లో రైళ్లు పరుగెత్తేవి. భూస్వాములు, దోపిడీదారులు, అసాంఘికశక్తులు, పెట్టుబడిదారులు ఒకరని కాదు సమాజంలో అన్ని వర్గాలు హడలెత్తిపోయేవి.కొన్ని ప్రాంతాల్లో పోలీసులు సహితం వణికిపోయేవారు. పోలీసు అధికారులు సైతం అంగరక్షకుల సాయంతో విధులు నిర్వహించేవారు. చీకటిపడితే ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో భయపడే వారంటే అర్థం చేసుకోవచ్చు.

**చంద్రబాబుపై దాడి అలిపిరి సంఘటన:** ప్రస్తుత విభజన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, అప్పటి ఉమ్మడి రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును అంతం చేయాలని నక్సల్స్ పథకం రూపొందించి నక్సలైట్ల హిట్‌లిస్టులో ఆయన పేరును చేర్చారు. ఇందులో భాగంగా 22 ఏళ్ల క్రితం 2003అక్టోబర్ 1న తిరుపతి కేంద్రంగా కుట్రపన్నారు. తిరుమలకు వెళ్లే అలిపిరి వద్ద దాడి చేశారు. ఈదాడికి మొత్తం 17 క్లైమోర్‌మెన్స్ ఏర్పాటుచేశారు. అయితే 9పేలిపోయి చంద్రబాబు పయనిస్తున్న వాహనం గాలిలోకి ఎగిరిపడిపోయింది. బుల్లెట్‌ప్రూఫ్ వాహనం కావడంతో అందులో ప్రయాణిస్తున్న వారందరు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటనతో దేశం యావత్తూ ఉలిక్కిపడింది. ఇప్పటికీ చంద్రబాబు వెంకటేశ్వరుడి ఆశీస్సులతోనే బ్రతికి బయట పడ్డానని తలచుకుంటూ ఉంటారు. ఇలా ఎంతోమందిని లక్ష్యంగా చేసుకుని నక్సల్స్ దాడులు చేశారు. కొందరు బ్రతికి బయటపడ్డారు. కొందరు ప్రాణాలు కోల్పోయారు.

**శాంతిచర్చలు -ఆ తర్వాతే బలహీనం:** ప్రభుత్వాలతో జరిగే శాంతిచర్చలు నక్సలైటన్లను బలహీన పరుస్తున్నాయనే ప్రచారం జరుగుతుంది. ఇలాంటి చర్చలతో మావోయిస్టుల బలాలు, బలహీనతలు, కదలికలు, ప్రభుత్వ నిఘా సంస్థలు పసిగడుతున్నాయని, తద్వారా ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయని భావిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులకు ప్రధాన కారణం ఇదేనని పలువురు భావిస్తున్నారు. 2004 ఎన్నికలకు ముందు డా.వైఎస్.రాజశేఖరరెడ్డి ఎన్నికల్లో విజయం సాధిస్తే నక్సలైట్లతో శాంతిచర్చలు జరుపుతామని ప్రకటించారు. అందులో భాగంగా ఎన్నికల అనంతరం శాంతిచర్చలకు నక్సల్స్‌ను ఆహ్వానించారు. ఇందులో భాగంగా 2004 అక్టోబరు 15 నుంచి 18వరకు నాలుగురోజుల పాటు శాంతిచర్చలు జరిగాయి. ఈ చర్చల్లో ప్రభుత్వం తరపున అప్పటి హోంశాఖమంత్రి జానారెడ్డి ఆధ ్వర్యంలో నలుగురు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు పాల్గొన్నారు. మావోయిస్టుల తరపున అక్కిరాజు హరగోపాల్‌రామక్రిష్ణ(ఆర్‌కె), చలం అలియాస్ సుధాకర్, గాజర్లరవి, జనశక్తి రియాజ్, కూరదేవేందర్ అలియాస్ అమర్‌తో పాటు ప్రధాన పోలీసుఅధికారులు పాల్గొన్నారు. గిరిజనభూములకు రక్షణ కల్పించాలని, భూసంస్కరణలు అమలుచేయాలని, గిరిజన హక్కులు కాపాడాలని, దళితులకు సామాజిక న్యాయం కల్పించాలని, మైనార్టీల హక్కులు కాపాడాలని, మహిళలకు సమాన హక్కులు కల్పించాలనే ప్రధాన డిమాండులతో నాలుగురోజుల పాటు చర్చలు జరిగాయి. అయితే చర్చలు విఫలం అయ్యాయి. దీంతో మావోయిస్టులపై ప్రభుత్వం కన్నెర్ర చేసింది. ఆ తర్వాత 2005లో జరిగిన ఎన్‌కౌంటర్లో శాంతిచర్చల్లో ఒకరైన రియాజ్ మృతిచెందారు. ఆ తర్వాత ఒకరి వెనుక మరొకరు చర్చల్లో పాల్గొన్న వారందరు మొన్నటి రవితో పాటు మృతిచెందారు.

**నల్లమలలో కానరాని నక్సల్ జాడలు:** ఒకప్పుడు నల్లమ అడవులను కేంద్రంగా చేసుకుని ఉధృతంగా కొనసిగిన నక్సల్స్ ఉద్యమం ప్రస్తుతం ఆ జాడలే కనబడకుండ పోయాయి. నల్లమలను ఆనుకుని ఉన్న ఆత్మకూరు నక్సల్స్ ప్రభావితంతో వణికిపోయింది. రాయలసీమ దళ కమాండర్ యాదన్న ఆధ్వర్యంలో ఎన్నో దాడులు జరిగాయి. వేంపెంటలో అనేకమంది నక్సల ్స్‌దాడిలో మృతిచెందారు. ప్రతి దాడుల్లో అనేకులు మృత్యువాత పడ్డారు. నక్సల్స్ దివంగత మాజీ ఎంఎల్‌ఏ బుడ్డావెంగళరెడ్డి ని పోలీసు వేషధారణలో వచ్చి కాల్చి చంపారు. 30రోజుల ముందే హెచ్చరించి మరీ బుడ్డావెంగళరెడ్డి హతమార్చారు. అప్పట్లో ఈ సంఘటన పెద్దసంచలనం. తర్వాత పరిణామాల్లో నల్లమల అడవుల్లో నక్సల్స్ ఉనికి లేదనే చెప్పాలి, శాంతిచర్చలకు ఈ అడవుల నుంచే ఆర్‌కె, ఇతరులు వచ్చారు.

**ఉద్వేగ నినాదాలు:** యువత నక్సలైట్లుగా మారడానికి ఉద్వేగభరిత నినాదాలు, పాటలు, సాహిత్యం ఎంతో దోహదం చేశాయి. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు. పోరాడితో పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్ప. హింసకు ప్రతి హింసే మార్గం, సాయుధ పోరాటమే రాజ్యాధికారానికి ఏకైకమార్గం వంటి నినాదాలు యువతను ఉద్యమం వైపు నడిపించాయి. ఇంజనీర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, నిరక్షరాస్యులు, రకరకాల బాధితులు తుపాకులు చేతబట్టారు. అలాగే కవులు, కళాకారుల పాటలు, కవితలు, కళారూపాలు ఉద్యమాల వైపు నడిపించాయి. శ్రీశ్రీ, గద్దర్, వంగపండుపాటలు రక్తాన్ని జ్వలింజేశాయి. సిద్ధాంతం కోసమో రాజ్యాధికారం కోసమో అడవి బాటపట్టి ఎవరికి సంబంధం అనుబంధం లేకుండ పోరాటానికి దిగారు. అడవుల్లో తిని తినక, నిద్రాహారాలు మాని రేయింబవళ్లు క్రూరజంతువులతో సహవాసం చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ప్రస్తుత పరిస్థితులు అందుకు అనుగుణంగా లేవని నక ్సల్స్ గ్రహించాలి. ప్రజాస్వామ్యదేశలో ప్రజాపంథాలో నడవాల్సి న అవసరం ఉంది.

# కార్యకర్తలకు.. న్యాయం జరిగేనా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :**
కూటమి పార్టీలో బిజేపి పార్టీలో చేరుతున్నారు అనడానికి ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కౌన్సిలర్ విజిఆర్.దయా సాగర్ ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు. ఆదేవిధంగా నందవరం మండలానికి చెందిన మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ మాధవరావ్ దేశాయ్ పార్టీ కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలకు పదవులు ఇవ్వకుండా కొత్తగా వచ్చిన వారికే పదవులు అప్పగించడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

**- పార్టీలో సమన్వయలోపం..! :** టిడిపిలో రెండు మూడు గ్రూపులు ఉప్పటికి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గెలించిందంటే పటిష్టమైన చెక్కుచెదరని ఓటు బ్యాంకు ఉండటమే కారణం. పార్టీలో ఉన్న గ్రూప్ నాయకత్వం మధ్య సమన్వయలోపం కొనసాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజా ప్రతినిధి అనుచర వర్గంతో పాటు పార్టీతో మొదటి నుంచి ఉన్న ఇతర నాయకత్వం లోని క్యాడర్ కూడా ఉంది. వారంతా పార్టీ కోసం పనిచేసిన వారే. అలాంటి వారు పార్టీ అధికారం లోకి వస్తే తమకు ఎక్కడో ఒకచోట స్థానం దక్కు తుందని ఆశించారు. ఇప్పుడా ఆశలు సన్నగిల్లు తున్నాయని బహిరంగంగా వాపోతు న్నారు. పార్టీలు మారకుండా టిడిపితో దశాబ్దాలుగా ఉన్న వారి కంటే..పార్టీలు మారినా ఒక వర్గం వారికే ప్రాధాన్యత ఉంటోందని విమర్శిస్తున్నారు.

**- అవసరాల కోసం చేరికలు..? :** వాస్తవంగా అధిష్టానాకి ఎటువంటి సమాచారం లేకుండానే టిడిపి నేతలు తమ సొంత అవసరాల కోసం ఇతర పార్టీ నేతలను టిడిపిలో చేర్చుకుంటు న్నారనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఎప్పటి నుంచో ఉన్న కార్యకర్తల మనోభావాలను కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో టిడిపిలో గ్రూపుల వ్యవహారం కూడా నడుస్తోంది. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. మునిసిపాలిటీ, అలాగే పంచాయతీలు, మండల అధ్యక్షులు, జడ్పీటిసి సభ్యుల ఎన్నికలు వరుసగా జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో కప్పదాట్లకు ఎక్కువ అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో వైసిపిలో ఉన్న కొందరు నేతలు గోడలు దూకేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇటువంటి వారందరి లోనూ ఇప్పుడు టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల మహనాడు వేదికగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని, కోవర్టులకు మాత్రం చెక్ పెట్టమని నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు చేసిన ప్రకటన కలకలం రేపుతోంది. కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు నిస్తామని కూడా స్పష్టం చేశారు. ఇతర పార్టీల నుంచి టిడిపిలో చేరేందుకు ముందుకు వచ్చే వారి పూర్వాపరాలను పరిశీలించే చేర్చుకుంటామని పార్టీ సీనియర్లు వైసిపి నుంచి వచ్చిన వారి ఆటలు సాగవని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకాశం మేఘామృతమైనా కానరాని వర్షం జాడ..

- ఆకాశం వైపు అన్నదాతల చూపు.....
- జాడలేని వాన.... ఆందోళనలో రైతన్నలు
- ఊరిస్తూ ఊసూరమనిపిస్తున్న వరుణదేవుడు
- సమయానికి వాన కురిసేనా...
- ఇప్పటికే ఎండుతున్న పంటలు



**గడివేముల, జూన్22, ప్రభాతవార్త;** వాన జాడ లేక వరుణుడి కరుణ కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా వరుణ దేవుడు కరుణించలేకపోవడంతో రైతన్నలు ఆందోళనలో ఉన్నారు. గడివేముల మండలంలో దాదాపుగా ఖరీఫ్ సీజన్‌లో రైతన్నలు 22 వేల పై చిలుకు ఎకరాల్లో వివిద రకాల పంటలు సాగు చేశారని వ్యవసాయ అధికారులు తెలిపారు. దీంతో ఇప్పటికే విత్తనాలు విత్తుకున్న రైతులు, విత్తనాలు తెచ్చి పెట్టుకున్న అన్నదాతలు వాన కోసం ఆకాశంవైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఈ వానకాలం నైరుతీ రుతుపవనాలు మే నెల చివరిలోనే రాష్ట్రాన్ని తాకాయి. గతంలో కురువనన్ని వర్షాలు కురుస్తాయని అన్నదాతలు పులకించిపోయారు. వ్యవసాయ పనులు ముందస్తుగానే ప్రారంభించుకోవచ్చని సంబరపడ్డారు. కానీ అన్నదాతలు వర్షాల కోసం కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురు చూడాల్సి న పరిస్థితి నెలకొంది. వరుణుడు కరుణించకపోవడంతో రైతన్నలు కలవరపడుతున్నారు. ఏదేమైనప్పటికీ ప్రతిఒక్కరూ వరుణదేవుడు ఎప్పుడు కరుణచూపుతాడోనని వేచి చూడాల్సి న పరిస్థితి.



# జేశాప్ జిల్లా అర్గనైజింగ్ సెక్రెటరీగా శ్యామ్‌కుమార్

**ఆళ్లగడ్డ, జూన్ 22, ప్రభాతవార్తః**



జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ నంద్యాల, కర్నూలు ఉమ్మడి జిల్లాల అర్గనైజింగ్ సెక్రెటరీగా ఆళ్లగడ్డ 6టివి రిపోర్టర్ శ్యామ్‌కుమార్‌ను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జేశాప్ కమిటీ సమావేశం నిర్వహించి అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈకార్య క్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి, వెంకటరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్ తదితరులు హాజరయ్యారు.

# గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణ భగవానుడే



**కర్నూలు విద్య, జూన్ 22, ప్రభాతవార్తః**
జూలై 10వ తేదిన రాబోవు గురుపౌర్ణమి పండుగను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వర్లు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రభోదసేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కర్నూలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని బాలాజీనగర్, కొండారెడ్డి నగర్ కాలనీల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంధాల ప్రచారంచేయడం జరిగింది. ఎందుకు శ్రీకృష్ణుడిని మాత్రమే జగద్గురువుగా పూజించాలో గొప్పతనం గురించి వివరించడం జరిగింది. గురువు "గు" గుణాతీతుడు, అలాగే "రూ" రూపవర్జితుడు, గుణముల మలినం లేదు, అలాగే రూపం లేదు కాబట్టి "గురు" అన్నారు. ఇంకా గుండ్రం అన్న పదం నుండి పుట్టిన పదమే గురువు అని చెప్పవచ్చు ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమిపై భగవంతుడు (శ్రీకృష్ణుడు)గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటాం. పూర్వం "గురువు గుండ్రాయి లాంటి వాడు" సామెతగా అనేడి వారు ఆది అంత్యంలేని గుండ్రాయికి కూడ మొదలు చివర అనేవి ఉండవు. కాబట్టి అలా పోల్చారు. దేవుడే మనిషిగా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి...అషాడమాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండడం వల్ల గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడిని మాత్రమే జగద్గురువుగా భావించి గురుపూజ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రభోదాసేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కర్నూలు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు కోకల నాగయ్య, కళ్యాణ్, వెంకటేష్, మధువాణి, ప్రమీలాలు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- సీఐటీయూ నాయకుల పిలుపు**




**ఆలూరు, జూన్22, ప్రభాతవార్త;** ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాడదామని సీఐటీయూ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్ యూనియన్ (సీఐటీయూ) 5వ జిల్లా మహాసభలను జూలై 6న కోడుమూరు పట్టణంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆదివారం ఆలూరు పట్టణంలోని జ్యోతిబసు భవన్‌లో ఆలూరు పట్టణ ఆటో యూనియన్ మహాసభ పట్టణ కార్యదర్శి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె.పి.నారాయణస్వామి, షాకీర్ హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. వివిధ రకాల జీవోలు సెక్షన్లు తీసుకొచ్చి ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఆటో కార్మికుల ఇబ్బందులను గుర్తించి వారికి అండగా ఉంటూ సీఐటీయూ ఆటో కార్మిక సంఘం అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. ఆర్టీఏ పోలీసు దాడులకు వ్యతిరేకంగా అనునిత్యం ఆటో కార్మికుల పక్షాన ఉంటూ పోరాటం నిర్వహిస్తుందన్నారు. జిల్లాలో నిరుద్యోగులైన యువకులు ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్నారని, చదువుతో నిమిత్తం లేకుండా డ్రైవింగ్ లైసెన్సు జారీ చేయాలని రాష్ట్రవ్యాప్త ఆందోళన ఫలితంగా ప్రభుత్వం అందరికీ లైసెన్సులు ఇచ్చిందన్నారు. జూలై 6వ తేదీన కోడుమూరు పట్టణంలో జరిగే ఆటో యూనియన్ జిల్లా మహాసభల్లో సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ జిల్లా మహాసభలకు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుంకన్న, శివ, బాలన్న, క్రిష్ణ, ఈరన్న, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్22, ప్రభాతవార్త**
శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు ఎస్.నటరాజ డ్యాన్స్ అకాడమీ,కడప జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహాగణిపతి,శ్రీగణనాధం,శివశివశంకరా,ఓంనమ:శివయా తదితర గీతాలకు హిమబిందు,సంగీత,జ్ఞానజ్యోత్స్న,జయ శ్రీ,బాలయేగి,విజయబాబు తదితరులు నృత్యప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ,బుర్రకథ,సం ప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# శ్రీశైలంకు చేరుకున్న తెలంగాణా రాష్ట్ర మంత్రి

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్22, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రం కటుంబ ఆరోగ్యశాఖ మంత్రి దామెదర రాజానరసింహ ఆదివారంనాడు హైదరబాద్ నుండి శ్రీశైలంకు చేరుకున్నారు.వీరికి దేవస్థానం అతిధి గృహం వద్ద శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసారు.ఈక్రమంలోనే ఆదివారంనాడు రాత్రి బసచేసి తిరిగి సోమవారం ఉధయంన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసుకోనున్నారు.వీరికి ఆలయ గోపురం వద్ద ఈఓ,అర్చకాస్వాములు సాదర స్వాగతం పలికి ఆలయంలోకి తోడుకోని పోనున్నారు.



# డాక్టర్ రవికృష్ణ సేవలు వెలకట్టలేనివి

– లయన్స్‌క్లబ్




**నంద్యాల టెక్కె, 22 జూన్, ప్రభాతవార్త:** నంద్యాలలో గత మూడు దశాబ్దాలుగా వివిధ సామాజిక, సాంస్కృతిక, క్రీడాసేవలలో డాక్టర్ రవికృష్ణ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని లయన్స్‌క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని మధుమణి సమావేశ భవనంలో జరిగిన లయన్స్‌క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి కందుకూరి రంగస్థల పురస్కారం మరియు ఐఎంఏ జాతీయ సేవా పురస్కారం అందుకున్న డాక్టర్ రవికృష్ణకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు గజమాల, తలపాగా, శాలువాలు, జ్ఞాపికలు అందించి ఘన సత్కారం చేశారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ రవికృష్ణ గత 30సంవత్సరాలుగా వైద్యునిగా విశిష్ట సేవలు అందించడమే కాకుండా కళారాధన ద్వారా కళా సాంస్కృతిక సేవలు, లయన్స్‌క్లబ్ ద్వారా సామాజిక సేవలు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు, ఐఎంఏ ద్వారా వైద్యశిబిరాలతో పాటు క్రీడా సంఘాల ద్వారా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడలు నిర్వహిస్తూ అవిశ్రాంతంగా అలుపెరుగని రీతిలో నిరంతరం చేస్తున్న కృషి విశిష్టమైందన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ తన కళారంగ, సామాజిక సేవలు, క్రీడా కార్యక్రమాలు, దివ్యాంగులు సేవలను నిరంతరం కొనసాగిస్తానని ప్రకటించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు ఏవీఆర్ ప్రసాద్, సహదేవుడు, నిజాముద్దీన్, సుధాకర్‌రెడ్డి, భవనాశి నాగమహేష్, షేక్షావలిరెడ్డి,సుంకయ్య పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి హయాంలోనే అభివృద్ధి సాధ్యం

– టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్



**దేవనకొండ, జూన్22, ప్రభాతవార్త;** ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్య పడుతుందని దేవనకొండ మండల టీడీపీ కన్వీనర్ విజయ భాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ యేడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఉచిత పింఛన్లను, తల్లికి వందనం పథకం, డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రశాంతం గా డీయస్సీ పరీక్షలను నిర్వ హిస్తోందన్నారు. తల్లికి వందనం పథకంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్ ్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం నిధులను జమ చేసి సీఎం చంద్ర బాబునాయుడు చరిత్ర సృష్టించా రన్నారు. విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగభృతి తదితర పథకాలు అమలులోకి వస్తాయన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వచ్చే నాలుగేళ్లలో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు, రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు.

# ఆరోగ్యశాఖలో పారదర్శకంగా బదిలీలు




**నంద్యాల టెక్కె, 22 జూన్, ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలల్లో భాగంగా ఆరోగ్యశాఖలో జరిగిన బదిలీలు పారదర్శకంగా జరగడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా తరుపున సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప ప్రకటించారు. నంద్యాలలోని ఏపీజీఈఏ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప మాట్లాడుతూ ఆరోగ్యశాఖలో బదిలీలు పారదర్శకంగా జరిగినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉద్యోగుల బదిలీల ప్రక్రియపై ఎప్పటికప్పుడు అటు ఉన్నతాధికారులను, ఇటు ఉద్యోగులను, ఉద్యగ సంఘాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లడంతో బదిలీలు పారదర్శకంగా జరిగాయని, వివిధ కేటగిరిల ఉద్యోగులు ఉన్న అతిపెద్ద శాఖ అయిన వైద్యశాఖలో ఎలాంటి అవినీతి లేకుండా బదిలీలు ఇంతపెద్దఎత్తున జరగడం చాలా అరుదైన అంశమన్నారు. బదిలీలల్లో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే మా దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈసమావేశంలో జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, సహ అధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షులు ఫకృద్దీన్, డేవిడ్ సుందరం, విజయలక్ష్మి, మహిళా కార్యవర్గ సభ్యులు ప్రభావతి, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నగర బ్రహ్మణులు ఇంటి పట్టాల విషయంలో మోసపోవద్దు



**కర్నూలు విద్య, జూన్ 22, ప్రభాతవార్తః** నగరంలో కొంత మంది బ్రహ్మణ పెద్దలు ప్రభుత్వం ఇళ్ళపట్టాలు ఇస్తుందని చెప్పి చాల మంది బ్రహ్మణుల వద్ద డబ్బులు వసూలు చేసి నకిలీ పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. ఈ విషయంపై కర్నూలు మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని దోషులను కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌ను మరియు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి ఎంకె నాగరాజులు పాల్గొన్నారు.

# ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్

: త్వరలో సిటీ కమిటీ కర్నూలు జిల్లా కమిటీ ఏర్పాటు చేస్తాము
: రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ బాలు నాయక్



**కర్నూలు హాస్పిటల్, జూన్ 22, ప్రభాతవార్త:** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.బాలు నాయక్ మాట్లాడుతూ 1953 సంవత్సరం నుండి వైద్య ఉద్యోగుల హక్కుల సమస్యల పరిష్కారం కోసం మన నాయకులు పెద్దలు అనేక పోరాటాలు చేసి విజయం సాధించిన చరిత్ర ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కి ఉంది మన యూనియన్ గుర్తింపు అనేది ఆ రోజు నుంచి గుర్తింపు కొనసాగుతూనే ఉంది కొన్ని కారణం వల్ల హక్కులను ప్రభుత్వాలు గుర్తించలేదు 2023 నుండి ఇతర సంఘాల లాగా ప్రీవిలేజ్ ఇవ్వాలని బదిలీల నుండి మినహాయింపు ఇవ్వాలని అనేకసార్లు విన్నవించాము ఈ కారణాల చేత ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ గిరి బాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు 344 జీవోలో ఉన్న బెనిఫిట్ అన్ని ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు ఉత్తరవులు ఇచ్చారు మన యూనియన్ సమిష్టంగా సాధించిన విజయం అని అలాగే ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అంటే ఒక క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే కాదు పారామెడికల్ సిబ్బంది స్టాఫ్ నర్స్ హెడ్ నర్స్ జూనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ వైద్య ఉద్యోగులు అన్ని కేటగిరీలను కలుపుకొని యూనియన్ సభ్యులుగా చేర్చుకొని త్వరలో కర్నూలు సిటీ కమిటీ జిల్లా కమిటీ ఏర్పాటు చేసి యూనియన్ ని బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా ఎన్ బాలు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మాళమల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**హోళగుంద , జూన్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సందర్భంగా దేవరగట్టు శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ మహా మంగళహారతి తదితర విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు గిరిస్వామి మనోహర్ స్వామి తెలిపారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ గిరి పైకి ఎక్కారు వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన్నం ఏర్పాటు చేశారు.


# దుష్ప్రచారాలు నమ్మకండి



**హోళగుంద , జూన్ 22, ప్రభాతవార్త:** దుష్ప్రచారాలు నమ్మకండి అని ఎల్లార్తి షేక్షావలి శేషావలి దర్గా నిర్వాహకులు షా పిర్ ఖాన్ అన్నారు ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రసిదిగాంచిన హజరత్ షేక్షవాలి, శాషావాలి దర్గాలో కొంతమంది రౌడీ ముకలు ఆలర్లు సృష్టిస్తున్నారన్నారు కొట్లాటలు జరుపుకొని, దర్గా నిర్వకులపై నేటిస్తునారు దర్గాలో దర్గా నిర్వకులు అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ఇలాంటి అవసవాలు సృష్టించకండి అని వారు తెలియజేశారు కొందరు తమకు గిట్టిన వాళ్ళు మద్యం తాగించి దర్గాలో కొట్లాటలు సృష్టించరనీ దీనిని దర్గా నిర్వకులపై నేటిస్తు వక్ఫ్ బోర్డు ను ప్రజలను తప్పుదోవా పాటిస్తున్నారు దుర్గాలో నిజం ఏమిటో తెలియక దర్గాకు వచ్చిన భక్తులు ప్రజలందరూ దర్గా నిర్వకుల మీద పడుతున్నారు కొట్లాట జరిగిన వీడియోలను మార్ఫింగ్ చేసి ప్రజలను అధికారులను తప్పుదోవా పాటిస్తున్నారు వచ్చిన భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా చూడడమే తమ బాధ్యత అన్నారు మరల ఇలాంటి పనులు పునరుద్ధం చేస్తే ఉపేక్షించేది లేదని దర్గా నిర్వాహకులు మండిపడుతున్నారు.

# పాఠశాలకు తాగునీటి వసతి కల్పిస్తాం

– టీడీపీ ఎంపీటీసీ మేకల వెంకటేష్, నాయకులు



**మంత్రాలయం, జూన్22, ప్రభాతవార్త;** మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తాగునీటి వసతి కల్పిస్తామని టీడీపీ ఎంపీటీసీ మేకల వెంకటేష్, సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు వరదరాజు అన్నారు. ఆదివారం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన తాగునీటి బోరును ఉన్నత పాఠశాల మైదానంలో వేయించారు. సుమారు నాలుగు ఇంచుల నీరు పడినట్లు తెలిపారు. త్వరలోనే పాఠశాల కుళాయిలకు కనెక్షన్ ఇచ్చి విద్యార్థులకు తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ నాతానియల్, డీసీ తిమ్మయ్య, కమ్మరి నరసింహులు, శివ తదితరులు పాల్గొన్నారు.

# విస్తారంగా మినుము సాగు

– వర్షంలేక ఎండిపోతున్న పంట



**రుద్రవరం, జూన్ 22, ప్రభాతవార్త:** మండలంలోని పలుగ్రామాల్లో విస్తారంగా మినుము సాగుచేశారు. ఖరీఫ్ సీజన్ మొదలవడంతో మండలంలోని చిలుకలూరు, చందలూరు, మందలూరు పేరూరు, ఎర్రగుడిదిన్నె గ్రామాల్లో ఇప్పటికే దాదాపు 1000 ఎకరాలకు పైగా మినుము సాగుచేశారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో మినుము పంటను రైతులు సాగుచేయగా ఆశాజనకంగా దిగుబడులు వచా ్చయి. గిట్టుబాటు ధర రావడంతో ఈ ఏడాది కూడ రైతులు ఎంతో ఆశతో మినుము సాగుచేశారు. అడఫాదడఫా వర్షాలు కురుస్తాయని భావించిన రైతులు వరుణు కరుణించకపోవడంతో పంట ఎండబారుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిస్తే మినుము దిగుబడి బాగా ఉంటుందని రైతులు ఆశిస్తున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

– సీఐ వంశీనాథ్




**దేవనకొండ, జూన్22, ప్రభాతవార్త;** మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలైన పేకాట, మట్కా, అక్రమంగా మద్యం తరలించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని దేవనకొండ సీఐ వంశీనాథ్ హెచ్చరించారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా గ్రామాల్లో ఘర్షణలకు దిగినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా అలాంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. గ్రామాల్లోని ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు.

# సంగమేశ్వరం వద్ద జలకళ

– కృష్ణానది తీరాన.. మొదలైన చేపల వేట





**కొత్తపల్లె, జూన్ 22, ప్రభాతవార్తః** కృష్ణానది జలాలు పెరగడం నది తీరాన వెంబడి ఉన్న గ్రామాల మత ్స్యకారులు చేపల వేట ప్రారంభించారు. సంగమేశ్వరం, కపిలేశ్వరం, పాతమాడుగుల, ఎర్రమఠం, ముసలిమడు గ్రామాల తీరం వెంట జలకళ సంతరించుకుంది. సంగమేశ్వరం ఎగువ ఉమా మహేశ్వర ఆలయం వరకు కృష్ణా జలాలు చేరుకున్నాయి. ముసలిమడుగు గ్రామ సమీప నది తీరాన ఆదివారం మత్స్యకారులతో పాటు యువకులు గాలాలు వేసి చేపలు పట్టారు. నీరు ఎక్కుతుండడంతో గాలాలకు వాలుగ రకం చేపడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

# మీర్జాపురం గ్రామంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం



**కొలిమిగుండ్ల, జూన్ 22, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు, ఎస్ఐ గోపాల్ తమ సిబ్బందితో కలిసి మీర్జాపురం గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నాటుసార అంగళ్లు, బెల్టుషాపు ఇళ్ళను మరి కొంత మంది ఇళ్ళను తనిఖీచేయడం జరిగింది. ఈసందర్భంగా గ్రామంలో రామాలయం వద్ద గ్రామస్థులతో సిఐ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలు మద్యంకు బానిసలు కావద్దని చెబుతూ ఇంటి యజమానులు మద్యానికి బానిసలు అవడం వల్ల వారికి వారి కుటుంబానికి కలిగే నష్టాలను చెబుతూ అనవసరంగా మద్యానికి బెట్టింగ్‌లకు అన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడి వారి కుటుంబాలను నాశనం చేసుకోవద్దని ప్రజలకు ఈసందర్భంగా సిఐ రమేష్ బాబు తెలిపారు.

# రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో నేరాల నియంత్రణకు, నేరస్తుల పరివర్తనలో మార్పుకోసం జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆదివారం జిల్లా ఎస్‌పి ఆదేశాలమేరకు జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీలు, డిసిలు, కేడీలు, అనుమానితులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కౌన్సెలింగ్‌లో సత్ప్రవర్తన , చట్టపరమైన జీవన విధానాన్ని అవలంభించాలని సూచించారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఒక సారి నేరం చేసిన వారు తిరిగి నేరం చేస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ప్రవర్తనలో మార్పు వచ్చి సమాజానికి మంచిసేవలను అందించాలనవి వారికి అవగాహన కలి ్పంచారు. నేరచరిత్రగల వ్యక్తులు ఇకపై సమాజంలో మంచి పౌరులుగా మారాలని, న్యాయబద్ధమైన జీవనం అవలంభించాలని కోరారు. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకుని భవిష్యత్తులో ప్రశాంతంగా, శాంతియుతంగా జీవించాలని సూచించారు. జిల్లా పోలీసు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి తమ బాధ్యతలను వివరించి నేరనిరోధానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచనలు, సలహాలు ఇచ్చారు.

# కార్డన్ అండ్ సెర్చ్ అపరేషన్ ప్రజల భద్రతకు బలోపేతం

– డిఎస్పీ ప్రమోద్ కుమార్



**ఆళ్లగడ్డ, జూన్ 22, ప్రభాతవార్తః** కార్డెన్ అండ్ సెర్చ్ అపరేషన్ ద్వారా ప్రజల భద్రతను బలోపేతం చేయడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం, శాంతిభద్రతల పరిస్థితిని మెరుగుపరచడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్‌కుమార్ తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్‌సింగ్ అదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్‌కుమార్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అహోబిలంలో ఆదివారం కార్డెన్ సెర్చ్ అపరేషన్ నిర్వహించారు. ఆ అపరేషన్ ఆళ్లగడ్డ రూరల్ సిఐ డి మురళిధర్‌రెడ్డి, శిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు, చాగలమర్రి, దొర్నిపాడు, శిరివెళ్ల పోలీస్‌స్టేషన్లకు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈసందర ్భంగా తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని ఐదు మోటార్ సైకిళ్ళను ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. అహోబిలం గ్రామంలోని రౌడీషిటర్లు, అనుమానితుల నివాసాల్లో పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించారు.

VAARTHA CLASSIFIEDS
TO LET OR RENT
★ షాపులు అద్దెకు – PAV కాంప్లెక్స్ XX, మెడికేర్ హాస్పిటల్ వెనుక, RTC బస్టాండ్ దగ్గర, నంద్యాల షాప్ 6 & 7 – 200 sft @ ₹15,000 ఫోన్: 98458 55438.
(Ro.No.11366)
గమనిక

# 'నై'రుతి.. రైతన్న స్థితి.. అధోగతి..!

- మురిపించిన రోహిణి..
- ముఖం చాటేసిన మృగశిర..
- ఆశల పల్లకిలో ఆరుద్ర కార్తె..
- ఆకాశం వైపు అన్నదాతలు ఎదురుచూపులు..



**కోసిగి, జూన్ 22, ప్రభాతవార్త**

"ప్రతి సంవత్సరం జూన్ నెలలో వచ్చే నైరుతి రుతు పవనాలు ఈ సారి ముందస్తుగానే మే నెలలో రావడంతో రోహిణి కార్తె పంటల దిగుబడికి మంచి కార్తె అని రైతన్నలు ఆనందం పడ్డారు.. దీంతో మే నెలలోనే పత్తి విత్తనాలు విత్తారు.. రోహిణిలో వర్షాలు పడతాయని రైతులు తమ దుక్కులుసిద్ధం చేసుకున్నారు.. మే 25న రోహిణి ప్రారంభం కావడంతో జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో రైతులు పత్తి విత్తనాలు పెట్టారు"..

రోహిణి కార్తె కంటే ముందే దంచి కొట్టిన వానలతో పలుచోట్ల కొంతమంది రైతులు పత్తిగింజలు సైతం నాటారు..కాగా గతంలో ఎన్నడు కూడారోహిణీ కార్తెలో గుంటకలు సైతం తిరగలేదు..అయితే ఈ సారి పడిన వర్షాలకు ఆనందంతో రైతన్నలు సాగు చేసారు.. ఇక విత్తిన విత్తనాలు పెట్టి22 రోజులు గడుస్తున్నా వర్షాలు పడకపోవడంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు..

**'నై'రుతి..అదోగతి:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో మే నెలాఖరులో వర్షాలు కురవడంతో రైతులు పొలాలు, దుక్కులు సిద్ధం చేసి విత్తనాలు నాటేందుకు సిద్ధమయ్యారు.. రోహిణి కార్తెలో వర్షాలు పలకరించడంతో ఈ సారి వానాకాలం పంటల సాగు బాగా ఉండనుందని అంతాభావించారు.. ఖరీఫ్ పంటల సాగుకు సిద్ధమవుతున్న తరుణంలో రుతు పవనాలు ముఖం చాటేయడంతో రైతన్నలు విలవిలలాడుతున్నారు..ఇక నీటి వనరులు, బోరుబావులు, బావుల కింద సాగు చేసేందుకు సమాయత్తమయినప్పటికి అనుకూలత లేకపోవడంతో రైతన్నల ఆశలు ఆవిరవుతున్నాయి.. దీంతో రైతులు ఆకాశం వైపు చూస్తూ వరుణ దేవా..కరుణించవా అంటూ వేడుకుంటునా న్నరు.. మృగశిర కార్తె ముగిసింది.. పంటలపరిస్థితి ఏమిటనే ఆవేదన రైతులో ల్ల కనిపిస్తుండడం గమనార్హం.. ముఖ్యంగా రైతుల పరిస్థితి ఇరకాటంలో పడింది.. కారణం ముందస్తుగా రోహిణి మురిపించింది.. అటు తరువాత మృగశిర ముఖం చాటేసింది.. ఇక మిగిలింది ఆరుద్ర కార్తె ఈ కార్తెలోనైన తమ పొలాల్లో సాగు సాగుతుందనే ఆశలపల్లకిలో రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు.. గత 20 రోజులుగా ఎండలు కొడుతుండడంతో మొలకెత్తిన పత్తిగింజలు కాపాడుకునేందుకురైతులు నిత్యం గుంటుకలు తోలుతున్నారు.. మృగశిర కార్తెలో సైతం వరుణుడు కరుణించకపోవడంతో ఎండ వేడిమికి, వీస్తున్న గాలులకు ప్రజలు,రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు..

**రోహిణిలో మెత్తపడ్డ మేఘాలు:** మృగశిర కార్తెలో మొత్తబడి వానలు కురిశాయా అన్న ఆశతో రైతులు ఎదురుచూడగా మృగశిర కార్తె ముగిసి ఆదివారంతో ఆరుద్ర కార్తె వచ్చింది.. గతమూడు వారాలుగా విపరీతమైన ఎండలు, ఉక్కపోత పోసి సాయంత్రం వేళలో పెద్ద ఎత్తున నల్ల మబ్బులు వచ్చి వర్షం పడుతుందని ఆశగా ఎదురు చూస్తున్నప్పటికి రైతన్నలకు నిరాశే ఎదురవుతుందని పలువురు రైతులు వాపోతున్నారు..మృగశిర కార్తె ముగిసిన ప్పటికీ వర్షాలు లేక మొలచిన పత్తిమొక్కల్లో ఎదుగుదల లోపించిందని, మొలచిన మొక్కలు సైతం ఎండ, గాలికి వాడిపోతున్నాయని, మధ్యాహ్నం వేళ పత్తి మొక్కలు చూస్తేగుండె తరుక్కుపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.. ఇక ఆరుద్ర కార్తెలోనైనా వర్షాలు పడి తమ బతుకులు బాగుపడుతాయని రైతులు ఆశతోఉనా న్నరు..

# మహానందిలో మోసాలు..!?

- భక్తులు ఇబ్బందుల పాలు



**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** మహానంది క్షేత్రలో బహిర్గతంగా కాకుండ అంతర్గతంగా మోసాలు సాగుతున్నాయి. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యాన్నదానానికి దాతలు ప్రతి నిత్యం వేలు, లక్షల్లో విరాళాలతో పాటు ఉచితంగా కూరగాయలను అందిస్తున్నారు. వందమందికి మిగిలితే మరో 20మందికి అన్నదానం ఎందుకో తెలుసా? ఆలయం ప్రారంభంలో హోటల్ ఉంది. సదరు హోటల్‌కు సంబంధించిన వారు దేవాలయానికి ప్రతి ఏటా రూ.40లక్షలు అక్షరాలా అందజేస్తున్నారు. లక్షలు ఇచ్చి అన్నదానం చేస్తే హోటల్ నిర్వాహకుడు చూస్తుఉంటాడా అనే ప్రశ్నలు ఉదయిస్తు న్నాయ. ఆలయంలో టాయిలెట్ల సౌకర్యం సరిగాలేక భక్తులు అసౌకర్యానికి గురవుతు న్నారు. పే టాయిలెట్లకు సంబంధించి పిల్లలైనా, పెద్దలైనా రూ.10చెల్లించి వెళ్లాల్సిందే. దేవస్థానం గదులకు రోజుకు రూ.200 చెల్లించాలి. గదులు ఎప్పుడు ఫుల్ అని చెబుతారు. గదులు అసౌకర్యాలతో నల్లుతో కూడిన మంచాలు, పరుపులతో ప్రేతకళతో దర్శన మిస్తాయి. గదులు ఇలా ఉండేందుకు కారణం ఏమిటో తెలుసా? ఆలయసమీపంలో ఉన్న లాడ్జిలు, డీలక్స్ రూముల వారు ఏడాదికి రూ.3కోట్ల దాకా ఇస్తారట. అందుకే వారికి అనుగుణంగా ఎవరు దిగకుండ గదులను అపరిశుభ్రంగా ఉంచుతున్నారు. వివిధ పదార్థాలు అమ్మే బండ్లవారు నెలకు రూ.1200 దేవస్థానానికి చెల్లించి అధికరేట్లకు అమ్ము కుంటున్నారు. మహానందిలో పువ్వులు, కొబ్బరికాయలకు ఒక దుకాణం మాత్రమే ఉంటుంది. రేట్ల విషయానికొస్తే అధికంగా ఉన్న ఎవరు నోరు మెదపని పరిస్థితి. దేవాలయాల్లో శనేశ్వరస్వామిని దర్శించి శివయ్యను దర్శిస్తారు. మహానందిలో శివయ్య, కామేశ్వరి అమ్మవారు, రామాలయాన్ని, ఆంజనేయస్వామిని దర్శించి బయటకు వచ్చే దారిలో నవగ్రహాల ఆలయం ఉంది. బయటకు వచ్చే దారిని మూసి నవగ్రహాలకు ఎడమవైపు నుంచి ప్రదక్షణ చేయమని చెబుతారు. డబ్బులు ఇస్తే నవగ్రహాల లోపలికి వెళ్లి ప్రదక్షణ చేయిస్తారు. ఇందుకు రూ.50 చెల్లించాలి. ఇదేమిటని ఎవరైనా అడిగితే పంతులు రూ.20లక్షలు పాటపడిన విషయం బయటకు వస్తుంది. దేవాలయ ఆదాయం సంవత్సరానికి రూ.11కోట్లు అంటే ఈ ఆదాయంతో టాయిలెట్లు కట్టించవచ్చు నిత్యాన్నదానం లాంటి ఎన్నో భక్తులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టవచ్చు. భద్రాచలం, కాకినాడలో గుడిలో ఫోటోలు తీయడం తప్పు. అయితే మహానందిలో బయట ఫోటోలు తీయకుండ ఫోటోగ్రాఫర్లకు కాంట్రాక్టు ఇచ్చి ఫోటోలు తీయకుండ చేసు న్నారు. ఇలాంటి వాటితో దర్శనం కోసం ఆలయాలకు చేరుకునే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారులు ఇలాంటివాటిపై చర్యలు తీసుకోకపోతే సామాన్యులు దైవదర్శనానికి దూరమయ్యే ప్రమాదముంది.

## నేటి పోలీసు ప్రజా సమస్యల పరిష్కారవేదిక తాత్కాలిక రద్దు

- జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్‌రాణా



**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి**

ఈనెల 23న సోమవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జరుగవలసిన ప్రజా సమస్యల పరిష్కారవేదికను కొన్ని అనివార్య కారణాల వల్ల తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్‌రాణా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయానికి రావద్దని సూచించారు. ఈవిషయాన్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చేసోమవారం జూన్30న జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక యధావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పి తెలిపారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఈనెల 23న సోమవారం ఉదయం 9.30గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిషా ్కరవేదిక కార్యక్రమం ద్వారా నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్‌లోప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం విడుదల చేసిన ఒక పత్రికాప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాయాలు, డివిజన్ స్థాయిలో కూడ ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక నిర్వహించబడుతుందన్నారు. అధికారులందరు ఉదయం 9.30గంటలకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## నంద్యాలలో నకిలీ ఏసిబి

- కేటుగాడి దెబ్బకు ఖంగుతున్న విద్యుత్ అధికారులు
- ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన ఘటన

**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాలలో కేటుగాడి దెబ్బకు విద్యుత్ అధికారులు విలవిలలాడారు. ఏకంగా ఎసిబి పేరు చెప్పడంతో విద్యుత్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. తనకు అంతో ఇంతో సమర్పించకుంటే అవినీతి చేశారని బయటపెడితే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఎందుకు వచ్చిన తలనొప్పి అనుకున్నారో ఏమో ఒకరిద్దరు భయపడి కేటుగాడికి కొంత మొత్తం సమర్పించుకున్నట్లు సమాచారం. మరికొందరు ఏమి జరిగితే జరిగిందిలే అని ధైర్యంతో కేటుగాడి నుంచి తప్పించుకున్నారు. ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. కేటుగాడి షాక్‌కు గురైన అధికారులు ఏమి జరిగిందో ఎవరికి చెప్పుకోలేక తేలుకుట్టిన దొంగలా మిన్నకుండి పోయారు. అధికారులు, విద్యావంతులు నకిలీ ఎసిబి కేటుగాడి ఉచ్చులో పడితే సామాన్యుల పరిస్థితి ఏమిటో ఊహించుకోవచ్చు.

## అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు జమ అయ్యేది ఎప్పుడంటే...

**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి**

సూపర్‌సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్న ఎపి ప్రభుత్వం మరోకీలకమైన పథకం అన్నదాతసుఖీభవ అమలుకు సిద్దమైంది. కేంద్రం అమలుచేస్తున్న పిఎం కిసాన్‌యోజనతో కలిపి అన్నదాతసుఖీభవ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయనున్నారు. పిఎంకిసాన్‌యోజన క్రింద ఏడాదికి మూడు విడతల్లో రూ.6వేలకు ఏపి ప్రభుత్వం రూ.14వేలు జతచేసి అర్హులైన వారికి రూ.20వేలు అన్నదాతసుఖీభవ పథకం క్రింద సాయం అందించనున్నారు. ఈనెల 20న విడుదల చేయాలనుకున్నా కొన్ని కారణాల ఈనెలాఖరుకు వాయిదా వేశారు. పిఎం కిసాన్ యోజన క్రింద ఒక విడతలో రూ.7వేలు, రెండవ విడతలతో రూ.7వేలు, ఇంకోవిడతలో రూ.6వేలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఈనెల 20న రూ.7వేలు విడుదల చేయాలనుకున్నప్పటికి వాయిదా వేశారు. పిఎం కిసాన్‌యోజన 20వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను కేంద్రం ఈనెల 20న విడుదల చేయలేదు. జూన్‌నెలాఖరులో నిధులు విడుదల చేస్తారని సమాచారం. మరో వైపు అన్నదాత సుఖీభవ పథకం క్రింద ఎపి వ్యాప్తంగా రూ.45.71లక్షల రైతు కుటుంబాలను అర్హులుగా గుర్తించారు.తొలివిడతగా జూన్‌లో రూ.7వేలు అక్టోబర్‌లో రెండవవిడతగా రూ.7వేలు, మూడవ విడతగా 2026 జనవరిలో రూ.6వేలు అందిస్తారని సమాచారం. రాష్ట్రంలో మొత్తం 93లక్షల మంది రైతులు ఉండగా వారిలో ఆదాయం పన్ను చెల్లించేవారు, వ్యవసాయేతర పనులకు భూమిని వినియోగించేవారిని జాబితా నుంచి తొలగించారు. కుటుంబం ఒక యూనిట్‌గా అన్నదాత సుఖీ భవపథకం అమలు కానుంది. ఈకెవైసి పూర్తి చేసిన రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమఅవుతాయి.

## సమస్యల వలయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

- విద్యార్థులకు తాగునీరు కరువు
- మరమ్మత్తులకు గురైన ఫ్యాన్‌లు
- అలంకారప్రాయంగా తాగునీటి కుళాయిలు
- పగిలిన పైపులు
- పట్టించుకోని అధికారులు







**మంత్రాలయం, జూన్22, ప్రభాతవార్త;**

నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది. ఈ పాఠశాలలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సుమారు 30 మంది ఉపాధ్యాయులు విధులు కొనసాగిస్తున్నారు. అయితే ఈ పాఠశాలలోని విద్యార్థులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. పాఠశాల గదుల్లో ఉన్న ఫ్యాన్‌లు మరమ్మత్తులకు గురై పనిచేయడం లేదు. పాఠశాలలో ఉన్న తాగునీటి కుళాయిల్లో నీరు రాకపోవడంతో అలంకారప్రాయంగా ఉన్నాయి. విద్యుత్ మీటర్ మరమ్మత్తుకు నోచుకోకపోవడంతో ఎప్పుడు విద్యుత్ షాక్ కొడుతుందో అంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. విద్యార్థులకు తాగునీటి కోసం స్థానిక బస్టాండు వద్దకు వెళ్తున్నారు. గత ప్రభుత్వంలో ఈ పాఠశాలకు నాడు-నేడు పథకంలో భాగంగా రూ.కోట్ల నిధులను విడుదల చేసింది. అయితే కాంట్రాక్టర్‌లు, అధికారులు కలిసి నాసిరకంగా పనులు చేయడంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మరుగుదొడ్ల పైపులు పగిలిపోవడంతో డ్రెయినేజీ నీరు మొత్తం పాఠశాల ఆవరణలోనే నిల్వ ఉంటున్నాయి. తద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈఓ మొయినుద్దీన్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా త్వరలోనే పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

## ముడుములగుర్తిలో జరిగిన రీ సర్వేలో తప్పతడకలు

- న్యాయం చేయమని ధరఖాస్తు చేసినా.. పట్టించుకోని అధికారులు
- లబోదిబోమంటున్న రైతులు

**కోడుమూరు,జూన్ 22, ప్రభాతవార్త ః**

కోడుమూరు మండలం ముడుములగుర్తి గ్రామంలో భూములపై జరిపిన రీ సర్వేలో భారీగా అవకతవకలు జరిగాయని రైతులు లబోదిబో మంటున్నారు. రీ సర్వేలో కొలచిన భూములల్లో కొంత మందికి వారికి ఉండాల్సిన భూ వివరాలు లేవని, వీటి వల్ల ఉన్న భూమిలో కొందరికి తక్కువ చూపిస్తూ మరి కొందరికి ఎక్కువ చూపారని వాపోతున్నారు. ఇలాంటివే గాక కొంత రైతులకు వారి భూములకు సంబంధించిన భూమిని ఇతర రైతుల భూముల సర్వేల్లో నమోదు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. గ్రామంలోని ఎం. విష్ణువర్ధన్‌రెడ్డి,ఎం.మురళీధరరెడ్డి అనే రైతులకు చెందిన భూ సర్వే నెంబర్లు 76-1,132,122, 80-1ఎ,80-1బిల కింద మొత్తం 12 ఎకరాల 98 సెంట్ల భూమి ఉండగా వీటికి జరిగిన రీ సర్వే వల్ల తాము 2.45 ఎకరాల భూమిని కోల్పోవడం జరిగిందని వారు ప్రభాతవార్తతో మొర పెట్టుకున్నారు. అదే విధంగా గ్రామంలోని కురువ పెద్దయ్యలకు చెందిన 103 సర్వే నెంబర్ల కింద 2.15 భూమి ఉండగా వీటికి జరిగిన రీ సర్వే వల్ల 2.26.90 లింకుల పొలం అధికంగా వచ్చింది. అలాగే కురువ సుజాతకు 103 సర్వే నెంబర్‌లో 2 ఎకరాల భూమిలో రీ సర్వే వల్ల 1.98.60 లింకుల భూమి చూపిస్తుంది.కురువ చిన్న పెద్దయ్యకు 103 సర్వేల్లో 4 ఎకరాలు భూమి ఉండగా రీసర్వే వల్ల 4.99.60 లింకుల భూమి ఉన్నట్లు సర్వే చేశారు. వీటికి జరిగిన రీ సర్వే వల్ల వారికి 60 సెంట్ల భూమి పెరిగింది. వై.మల్లికార్జునరెడ్డికి చెందిన భూమి సర్వే నెంబరైన 263లో 4.25 భూమికి జరిగిన రీ సర్వేలో 3.62 భూమి ఉన్నట్లు సర్వే జరగడంతో వారికి 63 తగ్గింది. ఇలా గ్రామంలో కొందరి రైతుల భూములకు జరిగిన సర్వే వల్ల పెరగడం,తగ్గడం జరిగాయని వీటిపై తామంతా 23.10.2024న రెవెన్యూ అధికారులకు ధరఖాస్తు చేసుకున్నామని రైతులు తెలుపుతున్నారు. గత ప్రభుత్వం వల్ల జరిగిన సర్వేను తిరిగి ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీ సర్వేలల్లో అనేక అవకతవకలు జరగడం వల్ల తామంతా నష్ట పోయ్యామని స్థానిక రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదన్నారు. కాగా ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అధికారుల బదిలీలతో వి.ఆర్వోలు బదిలీ అయితే రైతులకు ఇబ్బందులు కలిగే పరిస్థితులున్నాయన్నారు. తమ సమస్యలను పరిష్కరించాకే వి ఆర్వోల బదిలీలను చేయాలని రైతులు కోరుతున్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్22, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.



## కష్టపడి పని చేసే వారిని వైయస్సార్సీపి పార్టీ గుర్తిస్తుంది

: ఎస్ వి మోహన్ రెడ్డి ..వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు



**కర్నూలు, జూన్ 22,ప్రభాతవార్త :**

వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ని వారి స్వగృహమునందు ఇటీవల స్టేట్ అంగన్వాడి వింగ్ సెక్రెటరీ గా నియమించబడ్డ మంజులత గారు ఎస్ వి స్వగృహం నందు ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ వి మోహన్



రెడ్డి గారు మాట్లాడుతూ ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజా కంటక నిర్ణయాలు తీసుకుని ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నదిని భవిష్యత్తు వైఎస్ఆర్సిపి పార్టీ దేనిని, కార్యకర్తలు ఎవరు నిరుత్సాహపడకుండా ప్రజా సమస్యలను గుర్తించుకుని వాటి పరిష్కారం కొరకు అధికారులను కలవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి వారికి అండగా నిలవాలని కోరారు కార్యకర్తలకు తాను అండగా ఉంటాను అని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త ను తాను గుర్తుంచుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్వీ యూత్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరాలకు స్వస్తి పలకండి

: రౌడీషీటర్లకు పోలీస్ వార్నింగ్



**కర్నూలు, జూన్ 22,ప్రభాతవార్త :**

నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కర్నూలు జిల్లా పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేదంటే చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

